ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 27.09.2024 సమయం : 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము రేపు హైదరాబాద్ పర్యటనకు విచ్చేస్తారు. పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.
2. ఆయూష్ మంత్రిత్వ శాఖ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆ శాఖమంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ తెలియజేశారు.
3. భారత్ – ఉజ్బెకిస్తాన్ లు ఈ రోజు ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందంపై సంతకాలు చేశాయి.
4. ఇండోనేషియాలో పశ్చిమ సుమత్రాలో లైసెన్స్ లేని బంగారు గని కుప్పకూలి 15 మంది కార్మికులు చనిపోయారు, 25 మంది కనిపించకుండా పోయారు.

## PRESIDENT:

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ పర్యటన కోసం రాష్ట్ర అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రేపు ఉదయం ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయం చేరుకున్న అనంతరం రాష్ట్రపతి నల్సార్ విశ్వ విద్యాలయంలో స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. అక్కడ రాష్ట్రపతి స్నాతకోత్సవ ప్రసంగం చేస్తారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సుప్రీకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నర్సింహ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. నల్సార్ లా విశ్వవిద్యాలయం చాన్స్ లర్ జస్టిస్ అలోక్ అరాదే అధ్యక్షత వహిస్తారు. వైస్ చాన్స్ లర్ శ్రీ కృష్ణ దేవరావువిశ్వవిద్యాలయం వార్షిక నివేదికను సమర్పిస్తారు. బొల్లారం లోని రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటవుతున్న 8 రోజుల భారతీయ కళా మహోత్సవ్ ను రాష్ట్రపతి రేపు సాయంత్రం ప్రారంభిస్తారు. అస్సాం తోపాటు మరో ఏడు ఈశాన్య రాష్ట్రాల సాంస్కృతిక , సాంప్రదాయ కళా వైభవాన్ని ఈ మహోత్సవ్ లో ప్రదర్శిస్తారు. దాదాపు 4 వందల మంది కళాకారులు, చేతివృత్తుల నిపుణులు ఈ ఉత్సవంలో పాల్గొని , ఈశాన్య రాష్ట్రాల కళా వైభవాన్ని హైదరాబాద్ కు పరిచయం చేయనున్నారు. శనివారం సాయంత్రం జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణతో సహా 9 రాష్ట్రాల గవర్నర్లు , కేంద్ర సాంస్కృతిక శాఖ , ఈశాన్య ప్రాంతాల అభివృద్ధి శాఖల మంత్రులు , ఉన్నతాధికారులు హాజరవుతారు. ఇందుకు సంబంధించి 8 రాష్ట్రాల ప్రత్యేక సాంస్కృతిక , కళా ప్రదర్శన కోసం ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు.

--------------NSD

## AYUSH MINISTER:

ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆ శాఖ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ ఈరోజు తెలియజేశారు తమ మంత్రిత్వ శాఖ అధికారంలోకి వచ్చిన మొదటి వంద రోజుల్లో సాధించిన విజయాల గురించి న్యూఢిల్లీలో విలేకరులకు వివరిస్తూ ఆయన ,

ఆయుర్వేద చికిత్సా వ్యవస్థలను ఒక భౌగోళిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థగా మలచేందుకు తమ మంత్రిత్వ శాఖ ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్ఓ ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయని చెప్పారు. వియత్నాంతో ఔషధ మొక్కల పెంపకానికి సంబంధించి ఒక అవగాహన పత్రంపై సంతకాలు జరిగాయని సంప్రదాయ వైద్య పద్ధతులను ప్రపంచవ్యాప్తంగా ప్రచారంలోకి తెచ్చేందుకు ఇది ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు పరిశోధన విజ్ఞాన పరస్పర మార్పిడకి సంబంధించి  ఆయుర్వేదంలో మలేషియా తో ఒక ఒప్పందం పై సంతకాలు జరిగాయని ఆయుర్వేద చికిత్స పద్ధతులకు సంబంధించి ఉమ్మడిగా కొత్త కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారని ఆయన చెప్పారు. భారత ఫార్మా కోపియా కమిషన్ తో భారత వైద్యం హోమియోకి సంబంధించి 'ఒక మూలిక ఒకే ప్రమాణం ' అనే ఒక ఒప్పందంపై సంతకాలు జరిగాయని ఆయన తెలియజేశారు ఆయుష్ ఔషధాలను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు ప్రతి తాలూకా స్థాయిలో ప్రత్యేక మందుల దుకాణాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది అని ఆయన చెప్పారు వయోవృద్ధుల ఆరోగ్య అవసరాలు తీర్చేందుకు దేశవ్యాప్తంగా 14,692 ఆయుష్ శిబిరాలు కూడా నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన కింద ఆయుర్వేద ప్యాకేజీలను చేర్చేందుకు తమ మంత్రిత్వ శాఖ ఒక సమీక్ష నిర్వహిస్తోందని జాదవ్ చెప్పారు.

--------------NSD

**INDIA UZBEKISTAN:**

భారత్ ఉజ్బెకిస్తాన్ ఈ రోజు ఒక ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం పై సంతకాలు చేశాయి. ఆర్థిక మంత్రి నిర్మల సీతరామన్, ఉజ్బెకిస్తాన్ ఉప ప్రధానమంత్రి కోడ్జెవ్ జామశిద్ అబ్దుకకిమోచ్ ఈ రోజు తాష్కెంట్ లో ఈ ఒప్పందం పై సంతకాలు చేశారు. మన దేశంలో ఉజ్బెకిస్తాన్ పెట్టుబడిదారులకు, ఆ దేశంలో మన పెట్టుబడిదారులకు తగిన రక్షణ కల్పించేందుకు ఈ ఒప్పందం తోడ్పడుతుంది. ఇటీవల అంతర్జాతీయంగా పెట్టుబడి విషయంలో జరిగిన కొన్ని పరిణామాల నేపథ్యంలో పెట్టుబడిదారులకు సరైన రక్షణ , వివక్షా రహితమైన స్పందన లభిస్తుందన్న విశ్వాసం కలిగించేందుకు ఈ ఒప్పందం తోడ్పడుతుందని, వివాద పరిష్కారానికి ఒక స్వతంత్ర వేదిక లభిస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలియచేసింది.

------- NSD

**PM-MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నెల నెల ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో తన మనసులోని ఆలోచనలు పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఎల్లుండి ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రసారమవుతుంది నెలవారి ప్రసంగాల పరంపరలో ఇది 114వ సంచిక ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ మూడవసారి పదవి బాధ్యతలు చేపట్టిన తరువాత ఇది నాలుగవ సంచిక ఆకాశవాణి దూరదర్శన్ నెట్వర్క్ యావత్తు ఈ ప్రసంగాన్ని ప్రసారం చేస్తుంది హిందీ ప్రసంగం అయిన వెంటనే తెలుగు అనువాదాన్ని వినవచ్చు ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగం తెలుగు అనువాదం అదే రోజు రాత్రి 8 గంటలకు పునఃప్రసారం అవుతుంది.

------- NSD

**REV. AMIT SHAH-RALLY-HARYANA**

హర్యానా శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి నాయకుడు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు రేవాడిలో ఒక బహిరంగ సభలో మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ హర్యానా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధించలేదని ఆయన అన్నారు. కురుక్షేత్ర జిల్లా లడ్వా పట్టణంలో కూడా ఒక ఎన్నికల సభని ఉద్దేశించి  అమిత్ షా ఈరోజు మాట్లాడతారు భారతీయ జనతా పార్టీ నాయకుడు ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైని  లడ్వా నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు కేంద్ర హోమ్ మంత్రి పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. మరోపక్క కాంగ్రెస్ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ హుడా కూడా కురుక్షేత్ర జిల్లాలో ఈరోజు ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తారు పార్టీ నాయకురాలు కుమారి సెల్జా కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు ఇతర ప్రాంతీయ పార్టీల నాయకులు కూడా తమ తమ అభ్యర్థుల తరఫున విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. హర్యానాలో  90 మంది సభ్యుల శాసనసభకు అక్టోబర్ 5వ తేదీన ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి..

------- NSD

**TOURISM-PARYATAN MITRA**

ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా ఈరోజు కేంద్ర పర్యాటక మంత్రిత్వక శాఖ పర్యటన్ మిత్ర, పర్యాటక దిది పేరుతో ఒక జాతీయ బాధ్యతాయుత పర్యటక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పర్యటక గమ్యాల్లో పర్యాటకుల అనుభవాలను పెంపొందించడం లక్షణంగా ఉంది. పర్యాటకులు పర్యాటక స్నేహ పూర్వకంగా ప్రజలను కలుసుకుంటారు. ఆయా పర్యటక ప్రదేశాలలో ప్రజలు రాయబారులుగా వ్యవహరిస్తూ ఆయా పదాల విశేషాలను క్షేత్ర ప్రాసస్థ్యాన్ని పర్యాటకులకు తెలుపుతారు. ఈ కార్యక్రమం కింద కొత్త పర్యాటక ఉత్పత్తులను అనుభవాలను అభివృద్ధి చేసేందుకు మహిళలు యువతకు ప్రత్యేక

శిక్షణ ఇస్తారు. ఈ ఉత్పత్తుల్లో హెరిటేజ్ వాక్స్, ఫుడ్ టూర్స్, క్రాఫ్ట్ టూర్స్, నేచర్ ట్రెక్స్, హోం స్టే అనుభవాలు వినూత్న పర్యటక ఉత్పత్తులు ఉంటాయి.

----------------NSD

**INDONESIA-MINE COLLAPSE**

ఇండోనేషియాలోని పశ్చిమ సుమత్రాలో లైసెన్స్ లేని బంగారు గని కుప్పకూలి పోవడంతో 15 మంది కార్మికులు చనిపోయారు. 25 మంది కనిపించకుండా పోయారు. సౌలాక్ రీజెన్సీ ప్రావిన్స్ లోని నగారి సుంగయి అబులో ఈ సంఘటన జరిగిందని సోలాక్ విపత్తు నిర్వహణ సంస్థ అధిపతి ఇర్వాన్ ఎఫెండీ మీడియాకు చెప్పారు. భారీ ఉపకరణాలతో సహాయ రక్షణ సిబ్బంది రంగంలోకి దిగి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ దేశంలో లైసెన్స్ లేని గనుల తవ్వకం సర్వసాధారణం. గతంలో కూడా ఈ విధంగా అనేక ప్రమాదాలు జరిగాయి.

---------------------NSD

**DIVYA KALA MELA**

కేంద్ర సామాజిక న్యాయ, సాధికారిక శాఖ మంత్రి డా.వీరేంద్రకుమార్ రేపు పూణేలో 20వ దివ్య కళా మేళాకు ప్రారంభోత్సవం చేస్తారు. వికలాంగులైన హస్తకళాకారులు, కళాకారులు, దివ్యాంగ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తయారు చేసిన కళాకృతులు, హస్తకళా నైపుణ్యం, వారి పారిశ్రామిక స్ఫూర్తిని ఈ మేళాలో చూడవచ్చు. దివ్యాంగుల ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలు కల్పించి ప్రోత్సహించేందుకు, వారి ఆర్థిక సాధికారితను బలోపేతం చేసేందుకు ఈ మేళ పెద్ద ఎత్తున ఉపయోగపడుతుంది. 20 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 100 మంది దివ్యాంగ హస్తకళాకారులు తమ ప్రతిభ పాటవాలను ఈ ప్రదర్శనలో చూపుతారు. సందర్శకులకు దివ్యాంగ హస్త కళాకారులు తయారు చేసిన సేంద్రీయ ఆహార ఉత్పత్తులు,

చేనేతలు, ప్రత్యేక ఎంబ్రాయిడీ వస్త్రాలను తిలకించే అవకాశం ఈ ప్రదర్శనలో కలుగుతుంది.

---------------------NSD

**EVE.INDIA-BANGLADESH-TEST**:

**భారత బంగ్లాదేశ్ ల మధ్య కాన్పూర్ లో జరుగుతున్న రెండో క్రికెట్ టెస్ట్ లో ఈ వేళ మొదటి రోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ తన మొదటి ఇన్నింగ్స్ లో మూడు వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. భారీ వర్షం కారణంగా ఈ మధ్యాహ్నమే ఆట నిలుపు చేయవలసి వచ్చింది.** మొమినుల్ హక్యూ 40 పరుగులతోనూ. మెహిక్యూ రహీమ్ 6 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నారు. ఆకాశ్ దీప్ రెండు వికెట్లు, రవిచంద్రన్ అశ్విన్ ఒక వికెట్ తీసుకున్నారు. అంతకు ముందు భారత జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. చెన్నైలో జరిగిన మొదటి మ్యాచ్ లో 280 పరుగులతో ఘన విజయం సాధించిన భారత జట్టు రెండు మ్యాచ్ ల సీరీస్ ని కైవసం చేసుకోవాలని ఉత్సాహంతో ఉంది.

---------------------NSD

**REWARD:**

హంగేరీ లోని బుడాపెస్ట్ లో ఇటీవల ముగిసిన 45వ చెస్ ఒలింపియాడ్ లో విశిష్ట ప్రదర్శన కనబరిచిన చదరంగం క్రీడాకారులు అర్జున్ హారిక కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సత్కారం చేశారు వారి ఇద్దరికీ చెరో 25 లక్షల రూపాయల నగదు బహుమానం కూడా ఆయన ప్రకటించారు. అర్జున్ ప్రపంచ నెంబర్ త్రీ క్రీడాకారుడు కాగా హారిక పదకొండవ స్థానంలో ఉన్నారు. భారత పురుషుల మహిళల జట్లు టీం బంగారు పతకాలు సాధించి చరిత్ర సృష్టించాయి. ---------PN

**SIKKIM-CM MEETING**:

సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ ఈ రోజు సమ్మాన్ భవన్ లో రాష్ట్ర మౌళిక సదుపాయాల

ప్రాజెక్టులకు సంబంధించి ఇబ్బంది కలిగిస్తున్న భూ సమస్యలపై NHIDCL, BRO, PGCIL సీనియర్ అధికారులతో సమావేశం జరిపారు. భూసేకరణ, రోడ్డు అభివృద్ధి, నష్టపరిహారం, పురోగతికి అవాతరంగా మారిన సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లు తదితర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

---------NSD

**PKM** **EP-I**
**27.09.2024**

**AYUSH MINISTER**

Ayush Minister Prataprao Jadhav today said the Ministry is committed to the welfare of the people. Briefing media in New Delhi on the achievements of his Ministry in the last 100 days, Mr Jadhav said the Ministry and World Health Organisation signed a donor agreement to improve the integration of Ayush systems into the global healthcare system. The Minister highlighted the MoU with Vietnam on Medicinal Plants to advance traditional medicine practices worldwide and the MoU with Malaysia on Ayurveda to promote research, knowledge exchange, and the creation of Ayurvedic treatment regimens.

The union minister said that the Pharmacopoeia Commission for Indian Medicine and Homoeopathy and the Indian Pharmacopoeia Commission signed a historic Memorandum of Understanding to carry out the One Herb, One Standard initiative. To guarantee easy access to Ayush

medications, the government intends to open special medical stores at every tehsil level. He informed that 14 thousand 692 Ayush camps were organized around the country to meet the healthcare needs of the elderly.

**(SB- Prataprao Jadhav in GNR Mail )**

Mr Jadhav said that his Ministry convened a review meeting to incorporate Ayurvedic packages under the Ayushman Bharat - Pradhan Mantri Jan Arogya Yojana to incorporate Ayush treatment into mainstream healthcare.

**<><>Abhishek Kapil/1546 hrs**

**PKM** **EP-I**
**27.09.2024**

**INDIA UZBEKISTAN**

India and Uzbekistan today signed a Bilateral Investment Treaty, BIT in Tashkent. The Treaty was signed by Finance Minister Nirmala Sitharaman and Deputy Prime Minister of Uzbekistan, Khodjayev Jamshid Abdukhakimovich. The BIT between India and Uzbekistan assures appropriate protection to Uzbekistan investors in India and Indian investors in Uzbekistan, in light of relevant international precedents and practices.

The Treaty will boost the confidence of investors by assuring a

minimum standard of treatment and non-discrimination, while providing for an independent forum for dispute settlement through arbitration. It also provides for transparency, transfers and compensation for losses.

The Finance Ministry said the signing of the BIT reflects both nations' shared commitment towards enhancing economic cooperation and creating a more robust and resilient investment environment. The Treaty is expected to pave the way for increased bilateral investments, benefiting businesses and economies in both countries.

**<><>Suparna/1629 hrs**

**GAURAV DP-I 27.09.2024**

**PM-MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashvani at 11 AM on Sunday. It will be the 114th episode of the monthly radio programme. It will also be the fourth episode since Mr. Modi assumed office as Prime Minister for the third consecutive term.

The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News,

DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**<><>ANUPAM/1125 HRS**

**GAURAV : SAPNA DP-I**

**27.09.2024**

**REV. AMIT SHAH-RALLY-HARYANA**

**In Haryana, BJP leader and Union Home Minister Amit Shah addressed a public rally in Rewari this afternoon. Speaking on the occasion, Mr. Shah said that the Congress Party cannot achieve the overall development of the state.** Mr shah will also address an election rally in Ladwa town of Kurukshetra district today. BJP leader and Chief Minister Nayab Singh Saini is contesting from the Ladwa constituency. Tight security arrangements have been made in view of the visit of the Union Home Minister. On the other hand, Congress leader and former Chief Minister Bhupinder Hooda will address an election rally in Thanesar of Kurukshetra district this evening. Another party leader, Kumari Selja, will also address public meetings in Goriwala of Dabwali and Khairpur village of Sirsa. The leaders of the Aam Aadmi Party and other regional parties are also canvassing aggressively for their candidates.

**<><>NET/CB/ASHWANI KUMAR SHARMA/CHANDIGARH/MAIL/1347 HRS**

**PKM** **EP-I**

**27.09.2024**

**TOURISM-PARYATAN MITRA**

On the occasion of World Tourism Day today, the Ministry of Tourism has launched a national responsible tourism initiative titled Paryatan Mitra and Paryatan Didi. The primary aim of this initiative is to elevate the overall experience for tourists in destinations, by having them meet 'tourist-friendly' people who are proud Ambassadors and Storytellers for their destination.

The Ministry said that under this initiative, special emphasis is being placed on the training of women and youth to enable them develop new tourism products and experiences like heritage walks, food tours, craft tours, nature treks, homestay experiences, and other innovative tourism products based on the potential of the destination.

Tourism-specific training is being followed by general training in digital literacy and digital tools to ensure that the experiences they create are discoverable and visible to tourists, nationally and globally. Since the pilot of this program on August 15th this year, around 3,000 people have

been trained in the 6 pilot destinations on the importance of creating a positive experience for tourists, thereby being a Paryatan Mitra.

**<><>PRIYA/PALLAVI/1649 HRS**

**PKM EP-II 27.09.2024**

**INDONESIA-MINE COLLAPSE**

In Indonesia, at least 15 workers were killed and 25 others missing after an unlicensed gold mine collapsed in West Sumatra. Solok Disaster Mitigation Agency Chief Irwan Efendi told media today that the incident occurred in Nagari Sungai Abu in the province's Solok regency. He said, rescuers with heavy equipment have been deployed to evacuate victims.

Unlicensed mines are common across the archipelagic country and several accidents have occurred in the past years. <><><>

**PARAS/IANS/1752**

**PKM EP-I**

**27.09.2024**

**DIVYA KALA MELA**

Social Justice and Empowerment Dr. Virendra Kumar will inaugurate

the 20th Divya Kala Mela in Pune tomorrow. This mela stands as a unique celebration of the craftsmanship, creativity, and entrepreneurial spirit of Divyang artisans, artists, and entrepreneurs from across India. It aims to provide a larger platform for Divyang artisans to market and promote their products, fostering their economic empowerment.

Approximately 100 Divyang participants from over 20 states and Union Territories will showcase an eclectic assortment of products. Visitors will also have the chance to explore a range of organic packaged foods, handlooms, and exquisite embroidery work at this event.

This event will conclude on 6th October. It is being organized by the Department of Empowerment of Persons with Disabilities (Divyangjan),under the Ministry of Social Justice and Empowerment

**<><>PALLAVI/1723 HRS**

**PKM EP-II 27.09.2024**

**EVE. INDIA-BANGLADESH-TEST**

In Cricket, Bangladesh were 107 for three in their first innings against India on Day One of the second and final Test match in Kanpur, when stumps were drawn this afternoon due to heavy rain. Mominul Haque at 40

and Mushfiqur Rahim at 6 were at the crease, when the play on Day One was called off due to incessant rain. For the hosts, Akash Deep claimed two wickets while Ravichandran Ashwin got  One.

Earlier, India won the toss and elected to field first after intermittent rain and wet outfield delayed the toss. India have fielded the same playing eleven as in the first match, while Bangladesh have made two changes to their team. Taijul Islam and Khaled Ahmed have replaced Nahid Rana and Taskin Ahmed.

The hosts are aiming for a clean sweep of the two-match series after taking a one-nil lead in the series. India defeated the visitors in the first Test by a huge margin of 280 runs in Chennai.

<><><>

**PARAS/NET/CB/1602**

**GAURAV : SAPNA DP-I**

**27.09.2024**

**TELANGANA-REWARD PLAYERS**

Telangana Chief Minister A. Revanth Reddy today felicitated and announced a cash reward of 25 lakh rupees each for chess players World

Rank 3 Arjun and World Rank 11 Harika, in recognition of their outstanding performances at the recently concluded 45th FIDE Chess Olympiad held in Budapest, Hungary. Both the Indian men’s and women’s teams made history by winning team gold medals, with Arjun also securing an additional individual gold medal for India, further elevating the nation's stature on the global chess stage.

**<><>M.S LAKSHMI/HYDERABAD/MAIL/1402 HRS**

**PKM :: LAXMI EP-I 27.09.2024**

**SIKKIM-CM MEETING**

Sikkim Chief Minister Prem Singh Tamang chaired a meeting at Samman Bhawan with senior officials from NHIDCL, BRO, and PGCIL to address land issues affecting the state's infrastructure projects. The discussions focused on land acquisition, road development, compensation, and disputes that have delayed progress. The meeting explored ways to streamline processes and collaboration among agencies and departments to ensure development ,while respecting landowner concerns.

High-ranking state officials, including the Chief Secretary and District Collectors, also attended the meeting.

**<>Dilli Ram Dulal/Gangtok/MAIL/1742 HRS.**